# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 59 పేజీలు - 6 బుధవారం 22 జనవరి 2025


## రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల

**తొలిఅక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి,జనవరి21:** రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**తొలిఅక్షరం/హైదరాబాద్/దావోస్,జనవరి 21:** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎం రేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది.

వివరాలు 2లో

## కుంభమేళాలో వీఐపీల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

వివరాలు 2లో

## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం



**తొలిఅక్షరం/వాషింగ్టన్,జనవరి 21:** అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ

వివరాలు 2లో

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి21:** ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని

వివరాలు 2లో

## ఎన్‌కౌంటర్‌లో 27 మంది మృతి

- కొనసాగుతున్న కాల్పులు




## పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా...?

- ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం
- ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి21:** పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు

వివరాలు 2లో



## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 21:** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత

వివరాలు 2లో

## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

- పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు
- అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి21:** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్


వివరాలు 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్


**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి21:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు.

వివరాలు 2లో



## చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

- దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు




**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 21:** హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు,

వివరాలు 2లో

# కుంభమేళాలో వీఐపీల తాకిడి

(మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారం నాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

(మొదటి పేజీ తరువాయి)

సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ఎన్‌కౌంటర్‌లో 27 మంది మృతి



**తొలిఅక్షరం/రాయపూర్,జనవరి 21:** ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. దీంతో ఈ ప్రాంతం యుద్ధభూమిలా మారింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతుండటంతో రెండు రాష్ట్రాల సరిహద్దులోని అటవీప్రాంతం రణరంగంలా మారింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు భద్రతా బలగాలు గుర్తించాయి. మరికొంత మందికి తీవ్రగాయాలవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టులను చుట్టుముట్టిన కోబ్రా సైనికులు లొంగిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు ఏకే 47లతో మావోయిస్టులు పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతున్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ ముమ్మరం చేశాయి.

## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గౌరవనీయులైన గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన,సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. బడ్జెట్ కేటాయింపులు, లోన్స్ ద్వారా నిధులు సమకూర్చినట్లు రామకృష్ణారావు సమాధానం ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ÷ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 ÷నాన్షియల్ ఇయర్లో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా...?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి21:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## టీఎస్ సీపీఎస్ఈయు జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ రాక




**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 21:** వరంగల్ జిల్లా పరిధిలో 22/ 1/ 2025. సాయంత్రం 6 గంటలకు హనుమకొండ జిల్లా టీజీవో భవన్లో జరగనున్న, సిపిఎస్ ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ , కల్వల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి రానున్నారు. ఈ సమావేశం ఏప్రిల్ 1న, యుపిఎస్ విధానం అమలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం చివరి తేదీగా నిర్ణయించడంతో ఇట్టి సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమావేశం కు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాష్ట్ర జిల్లా బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో సి పి ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరుకానున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు నిర్వహించిన సంక్రాంతి పోటీల్లో విజేతలను ప్రకటించి బహుమతులు అందించనున్నట్లుగా కందుల జీవన్ కుమార్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తెలియజేశారు.

## బీజేపీ మండల అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో సంవిధన్ అభియాన్ కార్యశాల కార్యక్రమం


**- ముఖ్య అతిధిదిగా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస రెడ్డి**



**తొలి అక్షరం/పెద్దవంగర, జనవరి 21:** మండల కేంద్రం లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ బూత్ అధ్యక్షులను ఉదేశించి ప్రతి బూత్ లో రాజ్యాంగ సవరణ గురించి వివరించలని రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి కోరడమైనది భారతదేశానికి 1947 సంవత్సరంలో స్వతంత్ర వచ్చింది 1850 వ సంవత్సరం లో రాజ్యాంగన్ని అమలు చేయడం జరిగింది ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం 125 సార్లు వారికీ అనుగుణంగా సవరించడం జరిగింది అని అన్నారు ఆరోజుల్లో ముస్లిం అమ్మాయి ని తలక్ తలక్ అని మూడు సార్లు అంటే అమ్మాయిని విడిచి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకొనే విదంగా రాజ్యాంగం లో పొందపారుచారు ఇంద్ర గాంధీ అక్రమంగా గద్దెనెక్కి వాటిని విచారించేందుకు ముందు కొచ్చి నా వారిని అందర్నీ ఎమ్మార్జెన్స్ విధించి అక్రమంగా కేసులు పెట్టి చిత్రాయింసల కు గురించేయడం జరిగింది అని అన్నారు బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగా బద్దంగా రాజ్యాంగన్ని ఒక పవిత్ర గ్రంధం అని నరేంద్ర మోడీ అన్నారని అన్నారు ఇలాంటి విషయాలు గ్రామాలలో అందరికి చేరేవిదంగా చుడాలని బూత్ అధ్యక్షులను కోరడమైనది అదే విదంగా 26 జనవరి నా ప్రతి బూత్ లో జెండా కార్యక్రమం చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ జిల్లా నాయకులు బొచ్చు సురేష్ యాదవ్ తొర్రూర్ రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు.ఎస్సీ మోర్చా మండల నాయకులు జలగం ఆనంద్. ఎస్టీ మోర్చా జాటోత్ శెంకర్. శ్యామ్. దేశెట్టి వెంకటనారాయణ. కోట కుమార్.రాంపల్లి హరీష్.పగిడిపల రాజు.రాపోలు అన్వేష్.గజ్జి పవన్. తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షుడు అన్నపురం రవి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ


**తొలి అక్షరం/పెద్దవంగర,జనవరి 21:** మండల కేంద్రంలో గౌడా సంఘం అధ్యక్షులు అనపురం రవి ఆధ్వర్యంలో గౌడ సంఘ కులస్తులు అందరు కలిసి నూతన సంవత్సర 2025వ గౌడ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందపురి సతీష్.అన్నపురం మల్లయ్య. బొమ్మెర వెంకన్న. మదర్. అన్నపురం మొగిలి.అన్నపురం అంజయ్య. దికొండ వెంకన్న.బుధారావు రాము. బొమ్మేరా కొండయ్య. రామన్న. శెంకరయ్య. రాజాలు. తదితరులు పాల్గొన్నారు



# కొత్తూరు మండల తీగాపూర్ గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవము

- విగ్రహ ప్రతిష్టాపన తరువాత మండల పూజా కార్యక్రమం
- వరుని తరపు పెద్దలుగా గోపాల్ రెడ్డి దంపతులు
- వధువు తరపు దంపతులుగా బీరంగూడ జగన్మోహన్ రెడ్డి దంపతులు
- వధువు తరపు మేనమామగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- శాస్త్రోక్తంగా పూజలు, కళ్యాణ మహోత్సవము జరిపించిన బ్రాహ్మణోత్తమ పురోహితుడు రాజు శర్మ





**తొలి అక్షరం/కొత్తూరు, జనవరి21:** భక్తి వలన శక్తి వస్తుంది, శక్తి వలన ముక్తి లభిస్తుంది, భక్తి శక్తి ముక్తి మూడు లభించాలంటే భగవంతుని ఆరాధించడమే ముఖ్యమైన తత్వమని, భగవంతుని ఆరాధన కొరకై నూతన దేవాలయాల ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. తీగాపూర్ గ్రామంలో 41 రోజుల క్రితం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా సీతారామ సహిత లక్ష్మణ ఆంజనేయ స్వామి భగవత్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. అనంతరము 41 రోజులపాటు విశేష పూజలు జరిగిన తర్వాత ఈరోజు మండల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా బ్రాహ్మణ పురోహితుడు రాజు శర్మ ఆధ్వర్యంలో నవగ్రహ మండపరాధన, సర్వతో మండలం పూజా కార్యక్రమాలు, ప్రత్యేక హెూమాలు, సీనియర్ న్యాయవాది బీరంగూడ జగన్మోహన్ రెడ్డి సీతమ్మ తరపున పెద్దలుగా వ్యవహరించగా, గోపాల్ రెడ్డి దంపతులు వరుని తరపు పెద్దలుగా ఉండి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ తరపున మేనమామగా నాగర్ కుంట నవీన్ రెడ్డి దంపతులు వ్యవహరించి సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. వేద మంత్ర చరణాల మధ్య జరిగిన కళ్యాణ మహెూత్సవంలో తీగాపూర్ గ్రామస్తులు, మహిళలందరూ పాల్గొని శ్రీరామ జయజయ ద్వానాల మధ్య న భూతో న భవిష్యత్తు అనే విధంగా గ్రామస్తులందరూ కలకాలం గుర్తుంచుకునే విధంగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ న్యాయవాది బీరంగూడ జగన్మోహన్ రెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మండల పూజ మరియు కళ్యాణోత్సవ కార్యక్రమం లో తీగపూర్ మాజీ యంపిటిసి షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ బీరం గూడ జగన్ మోహన్ రెడ్డి, కొత్తూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెండే క్రిష్ణ, గోపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ వేణుకుమార్ రెడ్డి, ప్రభు లింగం, మల్కాపూరం చంద్రశేఖర్, అంజి రెడ్డి, శేఖర్, సాయిలు, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామస్థులు బిఆర్ఎస్ యువనాయకులు కాడాలా శ్రీశైలం, దినేష్ సాగర్, శివాచారి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడల్ని తమ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవాలి

- కొందుర్గు మండల ఆగిరాల గ్రామంలో ఛాంపియన్ ట్రోఫీ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్
- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి






**తొలి అక్షరం/కొందుర్గు, జనవరి21:** క్రీడాకారులు క్రీడలను తమ దినచర్యలో ఒక భాగంగా చేసుకుంటే క్రీడాకారుల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్ కు హాజరయ్యి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరము ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పట్టు సాధించడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రారంభోత్సవ సందర్భంగా తెలుపుతూ మనిషి సాధించాలనుకుంటే కానిదేది లేదన్నట్లు క్రీడాకారులుగా క్రీడలపై ఇష్టం పెంచుకొని ఆడితే గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి రాణించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలపై మక్కువ పెంచుకుంటున్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, క్రీడాకారులు క్రీడలో తమ అత్యద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ , కొందుర్గు జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కొందుర్గు మాజీ ఎంపిపి తనయుడు పోతురాజు గోపాల్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాదేవ్పూర్ రవిందర్ రెడ్డి, పర్వత పూర్ మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, ఆగిరాల మాజీ సర్పంచ్ భీమయ్య, ఎంకిర్ యాల్ మాజీ సర్పంచ్ గోవింద్, తంగేలపల్లి మాజీ సర్పంచ్ బాల్ రాజు, చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్, మాదేవ్ పూర్ మాజీ సర్పంచ్ రాం చెంద్రయ్య, గంగన్నగూడ మాజీ సర్పంచ్ శేఖర్, చిన్న ఎల్కిచర్ల మాజీ సర్పంచ్ శేఖర్, అయోధ్యపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, జిల్లెడ్ చౌదరి గూడ మండలం సర్పంచ్ ల సంఘం ప్రెసిడెంట్ బాబురావు, బిఆర్ఎస్ నాయకులు బాల్ రాజు, లింగం గౌడ్, ఖలాం, తెలంగాణ రమేష్, మహేష్ యాదవ్, గొడుగు సత్యం, సారా శివయ్య, అనంతయ్య, శేఖర్ గౌడ్, ప్రవీణ్ చెంద్రయ్య, పెరుమల్ రెడ్డి , రాజు, దినేష్ సాగర్, గుట్ట రాజు, సుదీర్,మధు ఆర్గ నైసర్లు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## వెదురు సాగుతో లాభాలు: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న





**తొలి అక్షరం/నరసింహులపేట,జనవరి.21:** వెదురు సాగు తో వెయ్యి ఉపయోగాలు మరియు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం ఉంటుందని, మార్కెట్ డిమాండ్ మారుతున్న అవసరాలకు అనుగుణంగా వెదురు బొంగుల సాగు రైతులకు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతుందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. మంగళవారం జిల్లాలోని నరసింహులపేట మండలంలోని కౌసల్యదేవి పల్లిలి గ్రామంలో రైతుల వెదురు సాగును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ రోజు వారీ వస్తువుల ఉపయోగాలు, వ్యవసాయ పనిముట్లు, పందిరి సాగు కొరకు, పలు పరిశ్రమలు, రెస్టారెంట్లు నిర్మాణం ,నౌకాశ్రయం, విమాన రంగం, ఉపగ్రహ ప్రయోగలకు, విద్యుత్ ఉత్పత్తి, క్లాత్ ఇండస్ట్రీ, మొదలైన వాటి లో వెదురు ను ఉపయోగిస్తున్నారన్నారు. కనుక రైతులు పండ్ల తోటలు, ఆయిల్ పామ్ తోటలు, చెలకల చుట్టూ బౌండ్రి ప్లాంటేషన్ గా, బంజర భూములు లో ప్యూర్ ప్లాంటేషన్ (వెదురు తోటలు వలె) నాటడం వలన మంచి ఆదాయం పొందవచ్చునని ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా అన్ని రకాల వస్తువులుగా వెదురు బొంగులను ఉపయోగించవచ్చునన్నారు. పబ్లిక్ గార్డెన్స్, ప్రైవేటు గార్డెన్స్, మొదలైన ప్రదేశాల లో వెదురు ఆక్సిజన్ క్లబ్స్ ఏర్పాటు చేసుకోవడం వలన పర్యావరణహితమైనదని వెదురు సాగు కు ఎకరానికి 10 వేల రూపాయలు రాయితీ సౌకర్యం ఉందని. కనుక రైతులందరూ వెదురు సాగు ను చేపట్టి ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ సందర్భనలో అధికారి వెంట రైతులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలను పెదలకు అందించాలి..

- గ్రామ సభలో అధికారులకు వినతి..
- సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు డిమాండ్..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 21:** సంక్షేమ పథకాలు పేదలకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజపాలన గ్రామ సభలో పేరుకుపోయిన సమస్యలపై అదికారులకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం సిపిఎం ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ, గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మహిళలకు సంవత్స రానికి12 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా అసలైన నిరుపేదలకు అందించాలని ఆయన అన్నారు. గ్రామ సభకు వచ్చిన నెల్లికుదురు మండలం డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులకు సమస్యలను విన్నవించి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బత్యం సత్యనారాయణ,మచ్చ వెంకన్న, ఎండి యాకూబ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

- మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి



**తొలి అక్షరం/పర్వతగిరి, జనవరి 21:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయంలో పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి నైతిక విలువలు లోపించడమే కారణమని ఆయన అన్నారు. విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లోనే చేర్పించడం వల్ల చదువులో వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనే ప్రతిభా పాటవాలు అధికంగా ఉంటాయని, అన్ని రంగాల్లో వారు ముందుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా అపార్ పూర్తి చేయుటకు తల్లిదండ్రులు విద్యా సంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అపార్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల సందేహాలు తీర్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కాట్రోజు రాజు, ప్రముఖులు కోల నారాయణ, తాశంశెట్టి రాజు, ఇద్దం అశోక్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాలుష్యంతో విలవిలలాడుతున్న గ్రామాలు

- విజయ ఆనంద్ పేపర్ పరిశ్రమ కాలుష్యం కారణంగా ఊర్లే ఉక్కిరి బిక్కిరి
- దేవ శ్రీ స్పాంజ్ ఐరన్ పరిశ్రమ వలన వాయు నాణ్యత రోజురోజుకు దిగజారుతోంది
- ఎన్నిసార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మొరపెట్టుకున్నా మా గోడు పట్టించుకోవడం లేదు
- కంపెనీల పుణ్యమా అని చెరువులు కుంటలు సర్వనాశనం చేశారు
- భూగర్భ జలాల్లో కాలకూట విషాలు నింపుతున్నారు
- పొగ చూరిన పచ్చగడ్డి మేసిన పశువులు రోగాల బారిన పడుతున్నాయి
- కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఎలికట్ట గ్రామన్ని కాపాడేదెవరు







**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జనవరి21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. విజయ్ ఆనంద్ పేపర్ మిల్లు, దేవ శ్రీ స్పాంజ్ ఐరన్ కంపెనీ యాజమాన్యాలు ఇష్టారీతిన కాలుష్యం వెదజల్లడం మూలాన స్థానికులకు శాపంగా మారింది. పరిశ్రమ వ్యర్థాలు, పొగతో కాలుష్యాన్ని నింపుతున్నారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుండగా, పర్యావరణం కలుషితమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదకరంగా పరిశ్రమ వ్యర్థాలు, పొగ..** ఎలికట్ట గ్రామ సమీపంలో ' విజయానంద్ పేపర్ పరిశ్రమ,దేవ శ్రీ స్పాంజ్ ఐరన్ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను కంపెనీ యాజమాన్యాలునియంత్రించి వాటిని తగు విధంగా భద్రపరచాలి. కాలుష్యాలు గాలిలో, నేల మీద విడుదల చేయకుండా జాగ్రత్తలు పాటించాలి. కానీ ఇక్కడ పరిశ్రమ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పరిశ్రమకు సంబంధించిన విష వాయువులు, వ్యర్థ పదార్థాలు విచ్చలవిడిగా వెదజల్లుతుండడంతో రోగాల భారిన పడటమే కాకుండా ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నామని అక్కడి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణంలోకి రసాయనాలు విడుదల చేస్తూ, వ్యర్థాలను బయటకు విడుదల చేయడం కాలువలలో వదలడం వంటివి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పరిశ్రమలు కాలుష్యం వెదజల్లకుండా పెద్ద గొట్టాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఫిల్టర్ చేయాలి, నేరుగా గాలిలోకి వదల కూడదు. కానీ నేరుగా పొగను గాలిలోకి వదిలేస్తున్నారు. దీంతో దట్టమైన పొగ చుట్టుపక్కల పరిసరాలు కనిపించనంతగా కమ్మేస్తుంది. దీంతో పాటు భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ఆనంద్ పేపర్ మిల్లు ముఖ్యంగా రాత్రిపూట ఈ పరిశ్రమ నుంచి దట్టమైన పొగలు విడుదల చేస్తారని ఈ పొగ ఘాటైన వాసనతో దుర్వాసన వస్తోందని. రాత్రిపూట ఉతికి ఆరేసిన తెల్లటి బట్టలు సైతం నల్లగా తయారవుతున్నాయని ఇంటి పైన వాటర్ ట్యాంకులలో నల్లని పొగ లాంటి పదార్థాలు పేరుకుపోతున్నాయని వీటి ద్వారా చర్మ రోగాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక దేవ శ్రీ స్పాంజ్ ఐరన్ పరిశ్రమ విషయానికి వస్తే ఒక్కొక్కసారి ఈ పరిశ్రమ వెదజల్లే కాలుష్యాన్ని చూస్తే భయమేస్తుంది అని అన్నారు ముఖ్యంగా రాత్రి పూట వాహనాలు నడుపుతున్నప్పుడు రోడ్డు కనిపించని దుస్థితి ఈ దేవశ్రీ పరిశ్రమ వలన రోజురోజుకు వాయు నాణ్యత దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చుట్టుపక్కల గ్రామాలు మొత్తం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చాలామంది పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనం గడుపుతున్నారని. ఈ పరిశ్రమల నుంచి వచ్చే పొగ నేరుగా పశువులు తినే గడ్డి పై పడటంతో అవి తిన్న పశువులు వేసే పేడ పచ్చగా కాకుండా నల్లగా వేస్తున్నాయని తద్వారా పశువులు రోగాల బారిన పడి చనిపోతున్నాయని అందువలన లక్షల రూపాయలు నష్టపోతున్నామని అంటున్నారు. ఎన్నిసార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు మొర పెట్టుకున్నా మా గోడు వినడం లేదని ఈ కంపెనీల పుణ్యమా అని చెరువులు కుంటలు సర్వనాశనం చేస్తున్నారని భూగర్భజాలలు సైతం కాలకూట విషంలా మారుతున్నాయని తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. పూర్వం ఈ చెరువులో నీరు తాగడానికి ఉపయోగించే వాళ్ళం ప్రస్తుతం ఈ నీళ్లు పశువులు తాగడానికి కూడ పనికి రావడం లేదు. ఇప్పుడు ఈ చెరువులో నీరు మొత్తం రంగు మారిపోయి ఉంది. కంపెనీల నుండి వచ్చే వ్యర్థ జలాలను చెరువులలో కలపడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడింది. ఈ కంపెనీల నుంచి వచ్చే వ్యర్థ జలాలు ట్యాంకర్ల ద్వారా తరలించి దూరప్రాంతాల్లో పారబోయాలి. కానీ అలా చేయకుండా భూగర్భంలో పెద్ద పెద్ద బోర్లు తవ్వి వాటిలో ఈ వ్యర్థ జలాలను నింపుతున్నారని తద్వారా భూగర్భ జలాలు సైతం కాలుష్యం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా దేవ శ్రీ కంపెనీ, విజయ పేపర్ మిల్లు కంపెనీ విషవాయువులు వెలువరిస్తున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆమ్యామ్యాలకు అలవాటుపడి చేతులు తడుముకొని వెళ్లుపోతున్నారనే అనుమానాలు స్థానికుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నోటీసులతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకొని ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, కార్మిక, శాఖల అధికారులు తరచూ తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు కట్టడి చేపడితే కాలుష్యన్ని నియంత్రించవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ సంబంధిత అధికారులు అటుగా వెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామస్తులు మొత్తం నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడబోమని తెగేసి చెప్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎలికట్ట గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీశైలం ముదిరాజ్, ఎలికట్ట గ్రామ మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్, ఎలికట్ట గ్రామ మాజీ వార్డు మెంబర్ బుడ్డ నరసింహ ముదిరాజ్,మరియు మల్లేష్,శంకర్,శివ,కృపానంద్ వెంకటేష్, రాజు, వెంకటేష్, జంగయ్య,సుబ్బు మరియు బాధితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ విషయపై ఎలికట్ట పంచాయతీ సెక్రెటరీ తేజస్వినిని వివరణ కోరగా



ఈ పరిశ్రమల కాలుష్యం కారణంగా ఎలికట్ట గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ రెండు పరిశ్రమల నుంచి వచ్చే వాయు కాలుష్యం వల్ల మూగజీవాలు సైతం చనిపోతున్నాయని. ఈ విషయమై ఈ కంపెనీలకు ఎన్నిసార్లు హెచ్చరించిన కంపెనీలో సరైన వాయు నాణ్యత పాటించకుండా ఇస్తా రీతిలో విష వాయువులను గాలిలోకి వదులుతున్నారని ఈ విషయాలను పై అధికారులతో చర్చించి కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభల్లో గందరగోళం

- అధికారులను నిలదీసిన గ్రామ ప్రజలు
- ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులో పేద ప్రజలకు అన్యాయం
- అధికారుల నిర్లక్ష్యమని ప్రజల ఆవేదన




**తొలి అక్షరం/నర్సింహులపేట,జనవరి21:** మండలంలోని ప్రజా పాలన గ్రామసభల్లో రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల అమలుపై అధికారులు,ప్రజలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అర్హులకు కాకుండా సంక్షేమ పథకాలు అనర్హులకు అందజేశారని గ్రామస్తులు నిలదీశారు.దీంతో అధికారుల దగ్గర సరైన సమాధానం లేకపోవడంతో చర్చనీయంగా మారింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగలేదని గొడవకు దిగారు.గవర్నమెంట్ జాబ్ ఉన్నవారికి కొత్త రేషన్ కార్డులు ప్రకటించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలను విస్మరించడం పట్ల మండలంలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,పంచాయతీ అధికారులు,కార్యదర్శులు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## స్కూటీకి తప్పిన పెను ప్రమాదం



**తొలి అక్షరం/మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధి లో పెట్రోల్ స్కూటీ మోపెడ్ కు మంటలు అంటుకొని పాక్షికంగా దగ్ధం అయింది. 8 ఇంక్లైన్ కాలనీ నుంచి మంథనికి ఇద్దరు వృద్ధ దంపతులు వస్తుండగా స్కూటీ వెనుక భాగంలో కాయలు కాలిపోయి పొగలు వ్యాపించాయి. వారి వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు వెంటనే వారిని ఆపి ప్రమాదం నుండి తప్పించారు. స్కూటీలో చెలరేగిన మంటలకు బండి పాక్షికంగా కాలిపోయింది. స్థానిక హెచ్ పి పెట్రోల్ బంకు ఎదురుగా జరగడంతో వెంటనే అక్కడ ఉన్న ఉద్యోగులు మంటలను ఆర్పీ వేశారు. దారి మధ్యలో జరిగితే పెను ప్రమాదం సంభవించి ఉండేదని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన బీసీ భవన నిర్మాణానికి మంత్రి శ్రీకారం

**తొలి అక్షరం/మంథని:** మంథని నియోజకవర్గంలో బిసి భవన నిర్మాణం కొరకు మంథని మున్సిపాలిటీ పరిధిలో ఐదుగుంటల స్థలాన్ని ఇచ్చుటకు మున్సిపాల్టీ పాలకవర్గం మంగళవారం రోజు తీర్మానించడం జరిగింది. ఐదు సంవత్సరముల నుండి బీసీ భవనము కొరకు నిరంతరం ఉద్యమించిన బీసీల యొక్క కళ అతి త్వరలో సాకారం కాబోతున్నది.గతంలోనే ప్రస్తుత ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అప్పటి శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అతి త్వరలో బీసీ భవన నిర్మాణం చేపట్టుటకు సంసిద్ధంగా ఉన్నామని స్థలాన్ని కేటాయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు, మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి,వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కౌన్సిలర్స్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అందరి సహకారంతో ఒక సంవత్సర కాలంలో బీసీ భవన నిర్మాణం జరుపుటకు ప్రయత్నం చేయగలమని కాంగ్రెస్ పార్టీ బీసీ నియోజకవర్గ కార్యదర్శి కిషన్ జి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవితేజ గౌడ్, మండల అధ్యక్షులుఐలి శ్రీనివాస్,ముత్తారం మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,రామగిరి మండల అధ్యక్షులు సదానందం,కమాన్పూర్ అధ్యక్షులు రవికుమార్, మంథని పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్,జిల్లా కార్యదర్శిమంథని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు మహర్దశ కల్పించింది మా బీఆర్ఎస్ ప్రభుత్వమే

- గ్రంథాలయాలను అభివృద్ధి చేసింది మేమే
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో గ్రంథాలయాలకు మహర్దశ
- రూ. 2 కోట్లతో షాద్ నగర్ గ్రంథాలయాన్ని నిర్మించాం
- షాద్ నగర్ మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ అందె మహేశ్వర్




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి21:** షాద్ నగర్ నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్ల పాలనలో గ్రంథాలయాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ సహకారంతో ముందుకు సాగామని షాద్ నగర్ మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి వివరించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు షాద్ నగర్ గ్రంథాలయాన్ని తాము నిర్మించినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని లక్ష్మీనరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొని అనేక కష్టనష్టాలను భరించిన తమకు అప్పటి ప్రభుత్వంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గ్రంథాలయ అభివృద్ధి కోసం తమను అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపిక చేశారని గుర్తు చేశారు. నాలుగు కోట్ల రూపాయలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించినట్టు తెలిపారు. అదే విధంగా కొందుర్గులో దాత సహకారంతో 671 చదరపు గజాల స్థలాన్ని సమకూర్చామని కోటి రూపాయల పై చిలుకుతో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆ నిధులు సరిపోవని మరికొన్ని నిధులు కావాలని అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చెప్పడంతో అక్కడ పనులు జరగలేదని పేర్కొన్నారు. అదే విధంగా కేశంపేట మండలంలో 10 లక్షల రూపాయలతో గ్రంథాలయ భవన మరమ్మత్తులు చేయించామని గుర్తు చేశారు. కొత్తూరు ఉమ్మడి మండల లో కూడా 98 లక్షలతో గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. గ్రంథాలయాలకు గత ప్రభుత్వంలో మహర్దశ కల్పించింది తమ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వివరించారు. అంతేకాదు అనేక రకాల పుస్తకాలతో పాటు ముఖ్యమైన పుస్తకాలను గ్రంథాలయాలకు సమకూర్చడం జరిగిందని అన్నారు. ఆనాడు తమ ప్రభుత్వం లో పాలమూరు జిల్లా జైలుకు ఖైదీల కోసం అనేక రకాల పుస్తకాలు అందజేయడం జరిగిందని దీనిపై అప్పటి డిజిపి ప్రత్యేకంగా స్థానిక గ్రంథాలయానికి అభినందనలు తెలిపారని గుర్తు చేశారు. అంతే కాకుండా రంగారెడ్డి జిల్లాలోని అనేక ప్రాంతాలకు కూడా పుస్తకాలను గ్రంథాలయాల కోసం అందజేసిన ఘనత తమదైనని చెప్పుకొచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రంథాలయాన్ని చందాలకు విరాళాలకు రియేటర్ల వద్ద ప్రసీదు బుక్కులు పట్టుకుని తిరిగిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక స్వయం ప్రతిపత్తిగా నిధులు సమకూర్చుకొని గర్వప్రదంగా గ్రంథాలయాలను నిర్వహించామని అన్నారు. గ్రంథాలయ నిర్మాణాల సమయంలో కాంట్రాక్టర్ నాసిరకం కట్టడాలు చేపడితే వెంటనే విజిలెన్స్ కు ఫిర్యాదు చేసి నాణ్యమైన భవనం నిర్మించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గత పది ఏళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నా సరే గ్రంథాలయాలకు మహర్దశ కల్పించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు గాదె సుధాకర్ అందే జంగరాజ్ అల్లాడ శేఖర్ గడ్డం ఆంజనేయులు మహమ్మద్ సలీం మాంకా జగన్ అబ్దుల్ రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ ఫలాలు..!!

**● 211 మంది కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్, లబ్ధిదారులకు 2కోట్ల11 లక్షల చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్...**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 21:**ప్రజా పాలన ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.మంగళ వారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, మండలాల సంబంధించిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని 211మంది లబ్ధిదారులకు మంజూరు అయిన రూ,21,124,476 లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ..పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను యావత్ దేశం మొత్తంప్రశంసించారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి



రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి



అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగాసూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నాయాన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ అధికారులు,వివిధ మండలాల అధ్యక్షులు గొల్ల పల్లి ప్రభాకర్ గౌడ్, కుర్రెల్లి సతీష్,అల్లం నాగేశ్వర్ రావు,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేశ్,జిల్లా నాయకులురాస వెంకట్ రెడ్డి మద్ది రాజేష్,రేఖ అశోక్,కత్తుల కృష్ణ మూర్తి, లబ్ధిదారులు,తదితరులు, పాల్గొన్నారు.

# కొందుర్గులో ముగిసిన పండుగల సాయన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ 1

**● విన్నర్ టీం ఢిల్లీ టీం, రన్నర్ టీం పంజాబ్ టీం**

**● గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం**

**తొలి అక్షరం/కొందుర్గు, జనవరి21:** గత నాలుగు రోజుల నుండి కొందుర్గు మండలం పెరుమాళ్ళ గ్రౌండ్ లో జరుగుతున్న పండుగల సాయన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ వన్ ఈరోజు తో ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజును షాద్నగర్ పట్టణంలోని ఇన్స్ట్రక్షన్ బంగ్లా వద్ద ముదిరాజ్ సంఘం తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, మంగ వెంకటేష్ సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరము కొందుర్గు కు వెళ్లి పండుగల సాయన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన ఢిల్లీ టీంకు, మరియు రన్నరప్ గా నిలిచిన పంజాబ్ టీంకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో పండుగల సాయన్న వారసులు కూడా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి నుండి



జాతీయ స్థాయి వరకు ఎదిగి మంచి భవిష్యత్తుకు బాటలు ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తాలూకా ముదిరాజు సంఘం యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ గ్రామాల్లోని ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులు ఉంటారని, వారిని వెలికి తీసే సువర్ణ అవకాశము గ్రామస్థాయి నుండే జరుగుతుంది కాబట్టి, ఇండియా జట్టుకు కెప్టెన్ గా పనిచేసిన ధోని కూడా ఒక గ్రామస్థాయి నుండి వచ్చినవాడేనని, అలా గ్రామస్థాయి నుండి వచ్చిన వారిని ఆదర్శంగా తీసుకుని అందరు కూడా క్రీడలలో నైపుణ్యం ప్రదర్శించి క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకుని గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడాకారులకు సూచించారు.గ్రామస్థాయి క్రీడాకారులు అందరిని గుర్తించి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా వారందరిని




ప్రోత్సహించాలని శ్రీధర్ వర్మ ముదిరాజ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ దృష్టికి తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా పండగల సాయన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ వన్ నిర్వహించిన ఈసారి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకుడు అందే బాబయ్య, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పిఎసిఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్ అందరిని మర్యాదపూర్వకంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల సీనియర్ నాయకుడు రాజేష్ పటేల్, శరత్, కొందుర్గు మాజీ సర్పంచ్ కావలి లక్ష్మి యాదయ్య ముదిరాజ్, షాద్నగర్ తాలూకా ముదిరాజ్ కమిటీ, మరియు మండల ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో అధికారులపై మండిపడ్డ గ్రామ ప్రజలు

**● ఎమ్మెల్యే దత్తాత గ్రామానికి దిక్కు ఎవరు అంటూ మండిపడుతున్న గ్రామస్తులు**

**● సంక్షేమ పథకాల్లో అనర్హులకు చోటు కల్పించారని ఆగ్రహం**

**● అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను తక్షణమే గుర్తించాలి**

**● అధికారులకు గ్రామస్తులకు మధ్య కొంత సేపు వాగ్వాదం**



**తొలి అక్షరం/మరిపెడ జనవరి 21:** రాష్ట్రవ్యాప్తంగా మొదలైన ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని జిల్లాలలో ప్రశాంతంగా జరిగాయి మిగతా కొన్ని ప్రాంతాల్లో మాత్రం ప్రజలకి అధికారులకి మధ్య ఇందిరమ్మ ఇండ్ల లాంటి సంక్షేమ పథకాల విషయంలో ఘర్షణలు జరగక మానలేదు అదేవిధంగా వివరాల్లోకి వెళితే మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామ ప్రజా పాలన గ్రామసభలోను కొంతసేపు ప్రజలకి అధికారులకి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది కనీసం గ్రామసభలో కూర్చోవడానికి కుర్చీలు లేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడ్డారు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల గురించి వినడానికి గంటల కొద్దీ ఎండలో నిలుచున్నారు గ్రామ నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెంటనే కుర్చీలు అందరికీ సరిపడేలా వేయించారు ఈ సందర్భంగా మరిపెడ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్నటువంటి తక్షణ నిర్ణయాల వల్ల ప్రజలకి సరిపడేలా సౌకర్యాలు వెంటనే కల్పించలేకపోయాం అన్నారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ వీటి కోసం ఎవరు బాధపడవలసిన పని లేదు అని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా అందించే నాలుగు స్కీములు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురబోయిన ఉప్పలయ్య కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకటరెడ్డి రేఖ శ్రీను పెద్దపులి శ్రీను గడ్డం దామోదర్ రెడ్డి వర ఉప్పలయ్య కోటా కళింగ రెడ్డి పులుసు మల్లేశం బై రోజు నాగేంద్ర చారి రేఖ ప్రవీణ్ కుమార్ రేఖ నరేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# ఆరోగ్య మహిళ ప్రోగ్రాముసు సందర్శించిన డాక్టర్ వి విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



**తొలి అక్షరం/కేశంపేట్, జనవరి21:** రంగారెడ్డి జిల్లా,కేశంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రోగ్రాముసు డాక్టర్ వి.విజయలక్ష్మి గారు సడన్ విసిట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ.పి సేవలను డాక్టర్ విజయలక్ష్మి గారు పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో కాన్పు అయిన పేషంట్లతో మాట్లాడి తల్లి బిడ్డల క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న స్టాఫ్ నర్స్ కి మరియు వైద్యాధికారి డాక్టర్ నికితకు ఆసుపత్రి కాన్పులను పెంచాలని తెలియజేశారు. మరియు ఆరోగ్యమైన రిజిస్ట్రేషన్ ను డాక్టర్ విజయలక్ష్మి వెరిఫై చేశారు. అక్కడికి వచ్చిన ఆశలతో డాక్టర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆశాలు అందరూ బీపీ మరియు షుగర్ పేషెంట్లకు రెగ్యులర్గా గ్రామాలలో మందులు అందించాలని చెప్పారు తరువాత అబాకాడును క్రియేషన్ అందరికీ చేయాలని తెలియజేశారు. ఆశాలు అందరూ కూడా హై రిస్క్ గర్భవతులను కాకుండా, నార్మల్ అయ్యే కాన్పులను కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని ఆశలకు డాక్టర్ విజయలక్ష్మి గారు తెలియజేశారు. గ్రామాలలో గర్భవతులను ఎర్లీగా గుర్తించాలని ఆశలకు తెలియజేశారు. మరియు గర్భవతులకు పోషకాహారం గురించి చెప్పాలని ఆశలకు తెలియజేశారు. ఈరోజు కేశంపేటలో మొత్తం 64 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించగా, అందులో 15 మందికి రక్తపు నమునా లు సేకరించి హైదరాబాద్ టీ హబ్ కు పంపడం జరిగింది అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత, ఎమ్మెల్యే పి వైద్యాధికారులు సంధ్య, రతన్లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఎంపీహెచ్వోలు ఉపేందర్రెడ్డి, నరసింహారెడ్డి హెల్త్ సూపర్వైజర్ మెర్సిలిన్, డీఈఓ హనుమంతు మరియు రవి కుమార్, ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం ప్రమాణ స్వీకారం



**తొలిఅక్షరం/కోరుట్ల జనవరి 21:** మెట్ పల్లి పట్టణంలోని నాయి బ్రా హ్మణ సేవా సహకార సంఘం భవ నంలో మంగళవారం నాయి బ్రాహ్మ ణ సేవా సహకార సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకా రం మహోత్సవం ఘనంగా నిర్వ హించడం జరిగింది.నూతన అధ్య క్షులుగా ముత్యాల రమేష్ ఉపాధ్య క్షులుగా నడికుడ పెద్ద సాయన్న కో శాధికారిగా చిట్యాల సత్యనారా యణ సహాయ కార్యదర్శిగా సమ్మె ట గంగాధర్ సహాయ కోశాధికారి పసునూరి సత్యనారాయణ కార్య వర్గ సభ్యులుగా చింతకుంట రాజా గంగారం కొదురుపాక నడిపోల్ల న డిపి ముత్తయ్య మద్దూరి బాలగం గాధర్ రాసమల్ల శ్రీహరిచింతకుంట రవి రాచకొండ లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సం ఘం సభ్యులు ఘనంగా సాల్వతో సన్మానం చేశారు.మరియు నూత న అధ్యక్ష కార్యవర్గం మాజీ కార్య వర్గ సభ్యునికి సన్మానం చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా నూతన అధ్యక్షులు ముత్యాల రమేష్ మా ట్లాడుతూ సంఘం కోసం అహర్ని శలు కష్టపడి సంఘం అభివృద్ధి కో సం కృషి చేస్తానని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు సభ్యులు సంఘ సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**తొలిఅక్షరం/కోరుట్ల జనవరి 21:** మెట్ పల్లి మండలం కోనరావుపేట గ్రామం లో ప్రభుత్వం చేపట్టిన నా లుగు సంక్షేమ పథకాల గురించి ని ర్వహించిన గ్రామ సభ లో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మరియు ఎంపీడీఓ స్పెషల్ ఆఫీ సర్ ఎన్ ఎస్ యూ ఐ కోరుట్ల ని యోజ కవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గ ద్దల భరత్ రాజ్ ముద్దం ప్రశాం త్ మెట్ పల్లి పట్టణ ఎన్ ఎస్ యూ ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్ కో యాల్కర్ చిరంజీవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు: జిల్లా కలెక్టర్



**తొలిఅక్షరం/పెద్దపల్లి:** ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి సమయం పట్టేదని,ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని ఈ ధ్రువపత్రాలను కలెక్టరేట్లోని (ఐ.డి.ఓ.సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వరంగల్ మహిళా సంఘాలకు అరుదైన గౌరవం..

**- గణతంత్ర వేడుకల్లో పాల్గొననున్న ఇల్లంద మహిళ ఎడ్ల అరుణ...**



**తొలిఅక్షరం/వర్ధన్నపేట:** ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు రావాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం వరంగల్ మహా సమైక్య తరఫున ప్రస్తుత జిల్లా అధ్యక్షురాలు వర్ధన్నపేట మండలంలోని మన ఇల్లంద గ్రామానికి చెందిన ఎడ్ల అరుణ మహిళా సంఘాల తరఫున పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సంఘాల పనితీరును గుర్తించి ఆహ్వానించిందని ఇలాంటి గౌరవం రావడం చాలా సంతోషంగా ఉందని అరుణ ఆనందం వ్యక్తం చేశారు.

# మహారాణి యేసుబాయిగా రష్మిక.. స్టన్నింగ్ లుక్




భారతీయ చరిత్రలో మహారాజ శంభాజీ బోంస్లే వ్యక్తిత్వం, వీరోచిత గాధలు ప్రధాన అంశాలుగా హైలెట్ అయ్యాయి. ఈ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని "చావా" అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ జీవిత కథను తెలుపుతోంది. అతని ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఈ చిత్రంలో ప్రతిబింబించనున్నారు. ప్రముఖ నటుడు విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో నటిస్తుండగా, అక్షయే ఖన్నా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దినేష్ విజన్ నిర్మాణంలో మ్యాడ్ డాక్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్ర ట్రైలర్ జనవరి 12న విడుదల కానుండగా, సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. హిస్టారికల్ డ్రామాలో ఉన్న డిటైలింగ్, గ్రాండియర్ విజువల్స్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. రెహమాన్ సంగీతం ఈ సినిమాకు మరింత హైలైట్‌గా నిలవనుంది. ఇక శంభాజీ జీవితంలో అతని భార్య యేసుబాయి పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో సినిమా ద్వారా ఆవిష్కరించనున్నారు. ఇటీవల కాలంలో రష్మిక మందన్న వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతోంది. పుష్ప 2 లో ఆమె నటన ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. ఇప్పుడు చావాలో ఆమె పాత్ర కూడా చిత్రానికి ప్రాణం పోసేలా ఉంటుందని చెబుతున్నారు.
హిస్టారికల్ డ్రామాలో నటించడం రష్మికకు కొత్త అనుభవం. ఆమె అందించిన నటన, హావభావాలు సినిమా బలాన్ని మరింత పెంచుతాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యేసుబాయి పాత్రలో రష్మిక మందన్న కొత్తగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్ లో ఆమె లుక్ అందర్నీ ఆకట్టుకుంది. రాజసంగా అలంకరించిన ఆమెను చూస్తుంటే, ఒక మహారాణి ఆత్మవిశ్వాసం, సంస్కారం స్పష్టంగా ప్రతిఫలించింది. ఆమె ధరించిన దుస్తులు, ఆభరణాలు హిస్టారికల్ అక్షరాల్లో వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి. ఆ పోస్టర్ చూసిన వెంటనే యేసుబాయి పాత్రపై ప్రేక్షకులలో ఒక కొత్త ఆసక్తి పెరిగింది. చావా సినిమా చరిత్రలో కీలకమైన పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకునేందుకు సిద్ధంగా ఉందని అనిపిస్తోంది. ఈ సినిమా విజువల్స్, కథ, రష్మిక పాత్ర చిత్రణ ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది. రష్మిక తన పాత్రకు ఏ విధంగా ప్రాణం పోస్తుందో, ఆమె నటన ఈ సినిమా విజయానికి ఎంత పెద్ద శక్తిని అందిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా, హిస్టారికల్ డ్రామాలలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జ్



కత్తిపోట్లకు గురైన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కాసేపటి క్రితం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోయారు. కాగా, ఈ నెల 16న బాంద్రాలోని సైఫ్ నివాసంలో దుండగుడు కత్తితో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సైఫ్ ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించిన ఆగంతుకుడు ఆయనపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఐదు రోజుల పాటు లీలావతి ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. సైఫ్ కోలుకోవడంతో ఈరోజు ఆయనను వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఇక సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని ముంబయి పోలీసులు ఆదివారం నాడు థానేలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు బంగ్లాదేశ్‌కు చెందిన షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్‌గా పోలీసులు గుర్తించారు. అయితే, అతడు తన పేరు మార్చుకుని, అక్రమంగా ఇండియాలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం నాడు అధికారులు సైఫ్ నివాసాన్ని సందర్శించి క్రైమ్ సీన్‌ను రీక్రియేట్ చేశారు.

# నేరుగా ఓటీటీకి వచ్చేస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్!




ఓటీటీ ఆడియన్స్ ను పలకరించడానికి ఇప్పుడు మరో సస్పెన్స్ థ్రిల్లర్ రెడీ అవుతోంది. ఆ సినిమా పేరే 'వైఫ్ ఆఫ్'. రాహుల్ తమడ-సాయిదీప్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి భాను దర్శకత్వం వహించాడు. థియేటర్లలోనే ఈ సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ఓటీటీకి వదులుతున్నారు. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'ఈటీవీ విన్' సొంతం చేసుకుంది. నేరుగా ఈటీవీ విన్ నుంచి ప్రేక్షకులను ఈ సినిమా పలకరించనుంది. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలవుతుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ, అందుకు సంబంధించిన పోస్టర్ ను వదిలారు. దివ్యశ్రీ- అభినవ్ మణికంఠ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాలో... నిఖిల్, సాయిశ్వేత, వీర్, కిరణ్ ఇతర పాత్రలలో కనిపించనున్నారు. కథ విషయానికి వస్తే... 'అవని' తన బావకి మనసిస్తుంది. అతనితో తన జీవితం అందంగా సాగిపోతుందని భావిస్తుంది. అయితే వివాహమైన దగ్గర నుంచి అతను అవనిని హింసిస్తూ ఉంటాడు. అతని ఆగడాలు అంతకంతకూ శృతిమించిపోతూ ఉంటాయి. అప్పుడు అవని ఏం చేస్తుంది? ఆ తరువాత ఏం జరుగుతుంది? అనేది కథ.

# బాలయ్య తో తాండవం కృష్ణానదిలోనే ప్లాన్ ?



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ తాడవం శర వేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న సంగతి తెలిసిందే. డాకు మహారాజ్% రిలీజ్ తో సంబంధం లేకుండా బాలయ్య తాండవాన్ని పట్టాలెక్కించి బిజీ అయ్యారు. ఇప్పటికే తొలి షెడ్యూల్ కూడా పూర్తయింది. ఆర్ ఎఫ్ సీలో బాలయ్య సహా ప్రధాన తారాగణంపై కీలక యాక్షన్ వేశాలు చిత్రీకరించారు. అటుపై రెండవ షెడ్యూల్ కూడా హైదరాబాద్ లోనే పట్టా లెక్కించారు. దీనిలో భాగంగా బాలయ్య పై కొన్ని సోలో సన్నివేశాలు చిత్రీకరించారు. తాజాగా తదుపరి షెడ్యూల్ కి బోయపాటి రంగం సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా బోయపాటి అండ్ కో లోకేషన్ల వేటలో పడింది. ఈ షెడ్యూల్ లో కొన్ని కీలక సన్నివేశాలను కృష్ణాజిల్లా పరివాహక ప్రాంతంలో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించి అక్కడ లోకేషన్లను చూసారు. నందిగామ నియోజక వర్గం చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం వద్ద కృష్ణానదీ ప్రాంతాన్ని పరిశీలించారు. సెలయేరు..కొండగుట్టలతో నిండియన ఎంతో ఆహ్లాదాకరమైన వాతావరణం. ఆ ప్రాంతంలో సమీప విలేజ్ అన్ని ఎంతో సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. బోయపాటితో పాటు ఆర్ట్ విభాగానికి సంబంధించిన వారు ఉన్నారు. అంతా ఒకే అనుకుంటే గనుక తదుపరి షెడ్యూల్ ఇక్కడే మొదలవుతుందని తెలుస్తోంది. సరిగ్గా కృష్ణానది మధ్యలో బోయపాటి భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇలాంటి ప్రదేశాల్లో యాక్షన్ సన్నివేశాల్ని తీర్చి దిద్దడంలో బోయపాటి స్పెషలిస్ట్. అలాంటి సన్నివేశాలతో అభిమానుల్లో ఊపు తేవడం అన్నది బోయపాటి ప్రత్యేకత. జయజానకి నాయకలోనూ హీరో సాయి శ్రీనివాస్ తో కృష్ణానదీ ప్రాంతంలోనే ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించి సినిమాకి హైలైట్ గా చేసిన సంగతి తెలిసిందే. అలాంటిది బాలయ్య తో యాక్షన సీన్ అంటే మామూలుగా ఉంటుందా.

# అనుపమ కెరీర్ మళ్లీ రివర్స్ అవుతోందా?

మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ముగిసింది అనుకుంటోన్న సమయంలో 'రౌడీ బోయ్స్' తో ఒక్కసారిగా ఫేమస్ అయింది. ఇండస్ట్రీలో మడి కట్టుకుని కూర్చుం టే పనవ్వదని భావించిన అమ్మడు తనలో సిసలైన నటిని తట్టి లేపి సంచలమైంది. అప్పటి నుంచి మాలీవుడ్ అందానికి తిరుగులేదు. గత ఏడాది 'టిల్లు స్క్వేర్' తో గ్రాండ్ సక్సెస్ అందుకుంది. ఆ సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అయితే ఈ సక్సెస్ టాలీవుడ్ కంటే ఇతర భాషల్లోనే ఎక్కువగా అవకాశాలు తెచ్చి పెట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే తెలుగు కంటే మాలీవుడ్, కోలీవుడ్ లోనే ఎక్కువగా సినిమాలు చేస్తోంది. తెలుగులో 'పరదా'లో నటిస్తోంది. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. ఈ సినిమా సక్సెస్ అయితే గనుక అనుపమ కెరీర్ మరో కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సోలో నాయికగా మరిన్ని అవకాశాలు అందు కోవడానికి ఛాన్స్ ఉంది. ఇక మాలీవుడ్ లో మూడు సినిమాలు...కోలీవుడ్ లో మూడు సినిమాలు ఏక కాలంలో చేస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటి విజయాలు అనుపమ కెరీర్ని ఆయా పరిశ్రమల్లో మరింత స్ట్రాంగ్ చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన చిక్కేంటి? అంటే అమ్మడు టాలీవుడ్ లో సూపర్ హీరోయిన్ గా వెలిగిపోవాలని కలలు కంటోంది. ఇతర భాషల తరహాలో తెలుగులో మాత్రం బిజీ అవ్వడం లేదు. రెండు..మూడు సినిమాలు చేయడం మినహా కంటున్యూగా కమిట్ అవ్వలేకపోతుంది. 2024లో 'టిల్లుస్క్వేర్' చేసింది. అంతకు ముందు ఏడాది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి. 'టిల్లు స్క్వేర్' తర్వాత వరుసగా తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది అనుకుంటే? అందకు భిన్నంగా ఇతర భాషల్లో బిజీ అయింది. ఎక్కడైనా నటి బిజీగా ఉంటే సంతోషించే అభిమానులెంతో మంది.




# జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ కమిషనరేట్ లో మాధవీలత ఫిర్యాదు





టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ పోలీసులకు సినీ నటి మాధవీలత ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కు వెళ్లిన ఆమె... జేసీపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ... జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలతో తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని చెప్పారు. సినిమా హీరోయిన్లు, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడి... ఆ తర్వాత క్షమాపణ చెబితే సరిపోతుందా? అని ప్రశ్నించారు. జేసీ వ్యవహరించిన తీరుతో తన కుటుంబ సభ్యులు కూడా భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. సీనియర్ రాజకీయ నాయకుడైన జేసీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.

అసలేం జరిగిందంటే..?

న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి తాడిపత్రిలోని జేసీ పార్క్ లో పట్టణంలోని మహిళల కోసం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో మహిళల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ కు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళలు హాజరుకావద్దని చెబుతూ మాధవీలత సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేసింది. జేసీ పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని... మహిళలు అక్కడకు వెళ్లవద్దని సూచించింది. దీంతో, ఆమెపై జేసీ విరుచుకుపడ్డారు. మాధవీలతను ఒక ప్రాస్టిట్యూట్ అని సంబోధించారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు.